అన్నింటా ఆమె..

ఘనంగా మహిళా దినోత్సవం

రేపటికి ముందడుగు

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని బుధవారం కూకట్‌పల్లి జోన్ పరిధిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు మహిళలతో కలిసి కేక్ కట్ చేసి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మూసాపేట డివిజన్ అవంతినగర్ తోటలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ... ప్రభుత్వం మహిళా దినోత్సవం కానుకగా రూ.750 కోట్ల వడ్డీలేని రుణాలు మంజూరు చేసి వారి ఆర్థిక సాధికారతకు కృషి చేస్తున్నారని అన్నారు. త్వరలో మహిళలకు శిక్షణా తరగతులు ప్రారంభించి తన సొంత నిధులతో కుట్టు మెషిన్లు అందజేస్తానని హామీ ఇచ్చారు.

☛ శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ మాట్లాడుతూ... 10 లక్షల మందికి పైగా పేదింటి ఆడబిడ్డలకు ప్రభుత్వం వివాహాలు చేసిందన్నారు. 11 లక్షల మందికి పైగా కేసీఆర్ కిట్లను అందజేసినట్లు తెలిపారు. 70 లక్షలకు పైగా హెల్త్, హైజీనిక్ కిట్లను విద్యార్థినులకు అందజేశామన్నారు.

☛ జోనల్ కమిషనర్ మమత ఆధ్వర్యంలో జరిగిన మహిళా దినోత్సవంలో మహిళా ఉద్యోగులు, సిబ్బందితో కలిసి ఆమె కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మహిళా ఉద్యోగులకు వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించి ప్రతిభ కనబర్చిన ఉద్యోగులకు బహుమతులు అందజేశారు.

– కూకట్‌పల్లి జోన్ బృందం


మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు


వాకథాన్‌లో పాల్గొన్న శ్రీహోలిస్టిక్ హాస్పిటల్ వైద్యులు, సిబ్బంది


కూకట్‌పల్లి జీహెచ్ఎంసీ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న జెడ్‌సీ మమత


మూసాపేటలో జరిగిన వేడుకల్లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు


అల్లాపూర్ డివిజన్ రామారావునగర్‌లో... కార్పొరేటర్ సబిహా బేగం తదితరులు


మహిళకు మిఠాయి తినిపిస్తున్న శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ


వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ శిరీష


కూకట్‌పల్లి బీజేపీ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో మాధవరం కాంతరావు


మూసాపేటలో జరిగిన వేడుకల్లో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్


వేడుకల్లో మహిళలతో మాట్లాడుతున్న కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్


ది చెన్నై సిల్క్స్‌లో మహిళ కార్మికులు, కానిస్టేబుల్‌తో కేక్ కట్ చేయిస్తున్న ఏజీఎం మహేష్


వెంకటేశ్వరనగర్‌లో... వివేకానందనగర్ కార్పొరేటర్ రోజాదేవి


కేపీహెచ్‌బీ క్యాంపు కార్యాలయంలో కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు, శైలజ దంపతులు


అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు

మాలమహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మద్దెల వెంకటేష్

అల్విన్‌కాలనీ: మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా కూకట్‌పల్లికి చెందిన మద్దెల వెంకటేష్ నియమితులయ్యారు. బంజారాహిల్స్‌లో బుధవారం నిర్వహించిన మాల మహానాడు జాతీయ కార్యవర్గ సమావేశంలో మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు చెన్నయ్య చేతుల మీదుగా ఆయన నియామకపత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ... తనపై నమ్మకం ఉంచి పదవి బాధ్యతలు అప్పగించిన చెన్నయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. మాలలందరినీ కలుపుకుని వారు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. అదే విధంగా రాజకీయంగా, ఆర్థికంగా వెనుకబడిన వారిని ప్రోత్సహిస్తామన్నారు. జాతీయ నాయకుల అడుగుజాడల్లో నడుస్తూ అందరిని కలుపుకొని ముందుకు వెళ్తానన్నారు.

పరామర్శ


కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్‌ను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

ఆల్విన్‌కాలనీ: ఆల్విన్‌కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ సోదరుడు దొడ్ల రాజేందర్‌గౌడ్ బుధవారం స్వర్గస్తులయ్యారు. విషయం తెలుసుకున్న శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ఆయన నివాసానికి వెళ్లి వెంకటేష్‌గౌడ్‌ను, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పరామర్శించిన వారిలో మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సమ్మారెడ్డి, గౌరవ అధ్యక్షులు అనిల్ రెడ్డి, నాయకులు దొడ్ల రామకృష్ణగౌడ్, కాశీనాథ్ యాదవ్, శివరాజుగౌడ్, భాస్కర్‌రెడ్డి, మోజెస్, రాజేష్, వెంకట్ నాయక్ తదితరులు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో వృద్ధురాలి మృతి

భాగ్యనగర్‌కాలనీ: ట్రావెల్స్ బస్సు ఢీకొని ఓ మహిళ అక్కడికక్కడే మృతి చెందిన ఘటన కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికుల వివరాలు ప్రకారం.. టి.శోభారాణి(62) భర్తతో కలిసి ద్విచక్ర వాహనంపై హబీబ్‌నగర్‌లోని ఓ ఫంక్షన్‌కి వెళ్లి భోజనం చేసిన అనంతరం తిరిగి ఇంటికి వెళ్తున్న క్రమంలో వేగంగా దూసుకువచ్చిన ఎస్ఆర్ఎస్ ట్రావెల్స్ బస్సు వారు ప్రయాణం చేస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో వెనుక కూర్చున్న శోభారాణి కింద పడిపోయింది. దీంతో ఆమె తలపై నుంచి బస్సు వెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి ప్రమాదం జరిగిన తీరు తెలుసుకొని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఓపెన్ జిమ్ ఏర్పాటుకు వినతి

గచ్చిబౌలి: ప్రశాంతిహిల్స్, నాగాహిల్స్‌లో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని ప్రశాంతిహిల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు బుధవారం శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీకి వినతిపత్రం అందించారు. అలాగే కాలనీ ప్రధాన ద్వారం నుంచి ఫుట్‌పాత్ ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు అశోక్‌రెడ్డి, ఉపాధ్యక్షులు శేఖర్ రెడ్డి, ట్రెజరర్ జగదీష్, సభ్యులు విజయ్ కరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


కూకట్‌పల్లి బీజేపీ కార్యాలయంలో బుధవారం హోలీ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో కూకట్‌పల్లి బీజేపీ నాయకులు రంగులు చల్లుకుని హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

మహిళలు విద్య, వైద్య, ఆర్థిక రంగాల్లో ప్రావీణ్యం సాధించాలి

బాలానగర్: మహిళలు విద్య, వైద్య, ఆర్థిక రంగాల్లో ప్రావీణ్యం సంపాదించాలని కెనరాబ్యాంక్ డిప్యూటీ జనరల్ మేనేజర్ కణిమెజి అన్నారు. ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా బాలానగర్‌లోని ఎంఎస్ఎంఈలో మహిళలకు ఒక్కరోజు వర్క్‌షాపును నిర్వహించారు. కణిమెజి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ... ప్రపంచీకరణకు అనుగుణంగా మారాలన్నారు. మహిళలతోనే అభివృద్ధి, ఆర్థికాభివృద్ధి ముడిపడి ఉందని పేర్కొన్నారు. ఎంఎస్ఎంఈలోని స్కీమ్‌లు, జీఎస్టీ రిజిస్ట్రేషన్, వ్యాపార అవకాశాల గురించి ఎంఎస్ఎంఈ అడిషనల్ డెవలప్‌మెంట్ కమిషనర్ చంద్రశేఖర్ వివరించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ సైబర్ క్రైమ్స్ కేవీఎం ప్రసాద్, జీఎస్టీ అసిస్టెంట్ కమిషనర్ జె. కల్పన, ఎమెన్ కౌన్సిల్ ఫౌండర్ తోట ప్రవీణ, ఎంఎస్ఎంఈ డైరెక్టర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.


బాలానగర్ ఎంఎస్ఎంఈలో మాట్లాడుతున్న కెనరా బ్యాంక్ డీజీఎం కణిమెజి

బీజేపీ నేతలు కబ్జా చేస్తుంటే మీరేం చేస్తున్నారు.?

ఎమ్మెల్యేను ప్రశ్నించిన కూకట్‌పల్లి బీజేపీ ఇన్‌చార్జ్ కాంతారావు

కూకట్‌పల్లి: కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదివారం ఓ సమావేశంలో కూకట్‌పల్లి స్థానిక నేతలపై భూకబ్జాలకు సంబంధించి ఆరోపణలు చేశారు. ఈ వ్యాఖ్యలను ఖండిస్తూ కూకట్‌పల్లి బీజేపీ ఇన్‌చార్జ్ మాధవరం కాంతారావు బుధవారం తనదైన శైలిలో ఎమ్మెల్యే కృష్ణారావుకు ధీటైన సమాధానం ఇచ్చారు. ఈ సందర్భంగా కాంతారావు మాట్లాడుతూ... కూకట్‌పల్లి నియోజకవర్గంలో భూకబ్జాలు, అవినీతి, అక్రమాలు, అక్రమ కట్టడాలు శాసనసభ్యుడి ప్రమేయం లేకుండా జరుగుతుందా అని ప్రశ్నించారు. బీజేపీ నేతలు కబ్జాలకు పాల్పడుతుంటే ఎమ్మెల్యేగా ఉన్న మీరు ఎందుకు ఇంతవరకు చర్యలు తీసుకోలేదో జవాబు చెప్పాలని సూటిగా ప్రశ్నించారు. ఇటువంటి అసత్య ఆరోపణలు చేసి మీ స్థాయిని దిగజార్చుకోవడమేనని అన్నారు.


ఎమ్మెల్యే కృష్ణారావు వ్యాఖ్యలను ఖండిస్తున్న మాధవరం కాంతారావు, బీజేపీ నాయకులు

ఎమ్మెల్యే ప్రమేయంతో జరుగుతున్న కబ్జాలను నిరూపిస్తా...

కూకట్‌పల్లిలో రోజు రోజుకు బీజేపీ పార్టీ పట్ల ప్రజల్లో ఆదరణ పెరగటంతో జీర్ణించుకోలేక బీజేపీ నేతలపై, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కుమార్‌పై సత్యదూరమైన ఆరోపణలు చేయటం సరికాదన్నారు. ఎమ్మెల్యే ప్రమేయంతో జరుగుతున్న కబ్జాలను నిరూపిస్తామన్నారు. బీజేపీ నేతలపై ఎమ్మెల్యే చేస్తున్న ఆరోపణలకు ఆధారాలు చూపించాలని డిమాండ్ చేశారు. సూర్యప్రకాష్‌రావు, సూర్యారావు, వడ్డేపల్లి రాజేశ్వరరావు, శ్రీకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.